
## సీఎంను కలిసిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని



- బీసీ గురుకుల పాఠశాల అభివృద్ధికి రూ.50 కోట్లు కోరిన ఎమ్మెల్యే
- పల్నాడు ప్రాంత అభివృద్ధి అంశాలపై చర్చ

6



# నవజ్యోతి

తెలుగు దినపత్రిక

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 01 సంచిక : 143 | ఎడిటర్.: మన్నే లక్ష్మణ్ | వెల:5/- | పేజీలు: 8 | శనివారం 07-03-2026


## పెద్ది నుంచి జాన్వీకపూర్ వీడియో విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది'లో జాన్వీ కపూర్ ఈరోజు తన 29వ పుట్టినరోజును జరుపుకుంటున్నారు.




8

## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికపై హరీష్ రావు తీవ్ర విమర్శలు



- 99 రోజుల యాక్షన్ ప్లాన్ కేవలం ప్రచార కార్యక్రమమే
- రైతులు, యువత సమస్యలను ప్రస్తావించిన సిద్దిపేట ఎమ్మెల్యే
- ప్రభుత్వ హామీలు అమలు కాలేదని ఆరోపణలు

2



## ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికను
# దీక్షలా అమలు చేయాలి

- అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమం చేరాలన్న లక్ష్యం
- ఉద్యోగులే ప్రభుత్వానికి కళ్లు, చెవులు అని వ్యాఖ్య
- ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై అభినందన సభలో ప్రసంగం

రాష్ట్రంలో అర్హులైన పేదవారందరికీ సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం "ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని చేపట్టిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులంతా ఈ 99 రోజుల కార్యాచరణను ఒక దీక్షగా అమలు చేస్తే పేదలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా మేలు చేసిన వారవుతారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతతో వ్యవహరిస్తే చివరి పేదవాడి వరకు సంక్షేమ ఫలాలు అందుతాయని సీఎం పేర్కొన్నారు.


2

## 99 రోజుల కార్యాచరణపై అధికారులకు దిశానిర్దేశం




- ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి
- ఖమ్మంలో సన్నాహక సమావేశం నిర్వహణ
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2



2

## స్పా సెంటర్లపై పోలీసుల దాడులు

- కేపీహెచ్‌బీ పరిధిలో ఆకస్మిక తనిఖీలు
- నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తింపు
- 20 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

## ప్రజాపాలన అమల్లో ఉమ్మడి మెదక్ ముందుండాలి

99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష సమావేశం




- ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థంగా చేరేలా ఆదేశాలు
- తాగునీరు, ఇళ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలపై దృష్టి

2

ప్రజాపాలన కార్యక్రమాల అమలులో మెదక్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి జీ. వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు.




2

## ఏఐజీ ఆస్పత్రిలో అత్యాధునిక పరికరం ప్రారంభం

## సౌరశక్తి రంగంలో భారత్ వేగవంతమైన అడుగులు

- విద్యుత్ కొరత నుంచి శక్తి స్వావలంబన దిశగా ప్రయాణం
- దేశంలో భారీ సౌర పార్కుల ఏర్పాటు

2






2

## సీఎం కు కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

- భూసేకరణ ఆలస్యంతో పనులు నిలిచిపోయాయని వ్యాఖ్యలు
- ప్రయాణికులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన
- సర్వీస్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి




## అధికారులకు మంత్రి ఆదేశాలు

2

- సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి సమస్యలపై దృష్టి
- అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచన
- మంత్రి జూపల్లి కృష్ణారావు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని

## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సమావేశం

2

మంత్రి దామోదర్ రాజనర్సింహా అధ్యక్షతన ప్రారంభం

- 99 రోజుల కార్యాచరణపై అధికారులకు దిశానిర్దేశం
- ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు






2

## కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

- 99 రోజుల కార్యక్రమంపై జిల్లా యంత్రాంగంతో చర్చ
- ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని సూచన

# సీఎం కు కిషన్ రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, 6 మార్చి (నవజ్యోతి ప్రతినిధి) :**

అంబర్‌పేట్ ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఫ్లైఓవర్ ప్రారంభమై దాదాపు సంవత్సరం కావొస్తున్నప్పటికీ సర్వీస్ రోడ్ నిర్మాణం పూర్తికాకపోవడంతో ప్రజలు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. రూ.265 కోట్ల వ్యయంతో కేంద్ర ప్రభుత్వం ఈ ఫ్లైఓవర్ నిర్మించిందని కిషన్ రెడ్డి తెలిపారు. అయితే భూసేకరణలో ఆలస్యం కారణంగా సర్వీస్ రోడ్ పూర్తి స్థాయిలో నిర్మాణం కాలేదని చెప్పారు. ఈ విషయాన్ని గతంలోనే కేంద్ర రహదారి రవాణా మంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. భూసేకరణ కోసం ఇప్పటికే రూ.2.54 కోట్ల పరిహారం చెల్లించినప్పటికీ మధ్యవర్తుల అడ్డంకులు మరియు ఇతర కారణాలతో పనులు ముందుకు సాగడం లేదని ఆయన ఆరోపించారు. అభివృద్ధి పనుల్లో ఉన్న అడ్డంకులను తొలగించి ప్రజలకు సౌకర్యం కల్పించేలా అంబర్‌పేట్ ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్ నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కిషన్ రెడ్డి తన లేఖలో కోరారు.

# అధికారులకు మంత్రి ఆదేశాలు

**డెస్క్, 6 మార్చి (నవజ్యోతి ప్రతినిధి) :**

మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ పనులను వేగవంతం చేసి, భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే వేసవికాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. సీఎంఆర్ వ్యవహారంలో ధాన్యం రికవరీ, కేసుల పురోగతిపై ఏప్రిల్ 30 నాటికి సమగ్ర నివేదిక అందించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలను ఆధార్, బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసి ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లాల్లో మాదక ద్రవ్యాల నియంత్రణ, ఇసుక అక్రమ రవాణా, మైనింగ్ అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. అలాగే పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల నమోదు పెరగేలా తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే అర్జీలను 10 నుంచి 15 రోజుల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు. సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా అందేలా సాంకేతికతను వినియోగించాలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వ లక్ష్యాలను సాధించేందుకు అధికారులు నిబద్ధ

# స్పా సెంటర్లపై పోలీసుల దాడులు

**హైదరాబాద్, 6 మార్చి (నవజ్యోతి ప్రతినిధి) :**

హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు స్పా సెంటర్లపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. తనిఖీల సందర్భంగా స్పా సెంటర్లు నిబంధనలకు విరుద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. దీనికి సంబంధించి రెండు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. దాడి సమయంలో మొత్తం 20 మందిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిని విచారిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సమావేశం



**మహబూబ్‌నగర్, 6 మార్చి (నవజ్యోతి ప్రతినిధి) :**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మూడవ విడత సమావేశం నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను జిల్లాల్లో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు సమర్థంగా చేరవేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సౌరశక్తి రంగంలో భారత్ వేగవంతమైన అడుగులు

**న్యూఢిల్లీ, మార్చి 6 (నవజ్యోతి ప్రతినిధి) :**

ఒకప్పుడు విద్యుత్ కొరతతో ఇబ్బందులు ఎదుర్కొన్న భారత్ ఇప్పుడు సౌరశక్తి రంగంలో వేగంగా ముందుకు సాగుతోంది. శక్తి స్వావలంబన లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పలు సౌరశక్తి పథకాలను అమలు చేస్తూ విద్యుత్ ఉత్పత్తిని పెంచుతోంది. దేశంలో ప్రపంచంలోనే అతిపెద్ద సౌర పార్కులు ఏర్పాటు చేయడంతో పాటు సౌరశక్తి ఉత్పత్తిని విస్తృతంగా పెంచుతున్నారు. సౌర విద్యుత్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపడడంతో పాటు పర్యావరణహిత శక్తి వినియోగం పెరుగుతోంది. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన వంటి పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందేలా చర్యలు చేపట్టారు. అలాగే రైతులకు సౌర పంపులను అందించడం ద్వారా వ్యవసాయ రంగంలో కూడా సౌరశక్తి వినియోగాన్ని పెంచుతున్నారు. సౌరశక్తి వినియోగం పెరగడంతో విద్యుత్ బిల్లులు తగ్గడమే కాకుండా దేశం శక్తి స్వావలంబన దిశగా ముందుకు సాగుతోంది. ఇది కేవలం విద్యుత్ రంగానికే కాకుండా ఆర్థిక అభివృద్ధికి కూడా కీలకంగా మారుతోందని నిపుణులు పేర్కొంటున్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికను దీక్షలా అమలు చేయాలి

**హైదరాబాద్, మార్చి 6 (నవజ్యోతి ప్రతినిధి) :**

ప్రగతి ప్రణాళికలో ఒక్కరోజు నిర్లక్ష్యం కూడా పది దళిత కుటుంబాలకు న్యాయం జరగకుండా చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రభుత్వానికి కళ్లు, చెవులు, బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని అన్నారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన నేపథ్యంలో మాదిగ ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో శిల్పకళా వేదికలో ముఖ్యమంత్రికి అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. వచ్చే అంబేద్కర్ జయంతి నాటికి మాదిగల ఆత్మగౌరవ భవన్ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ కోసం ఎన్నో దశాబ్దాలుగా పోరాటం జరిగిందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల అనంతరం దేశంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు పరిమితంగా ఉన్నప్పటికీ ప్రభుత్వాన్ని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని సీఎం తెలిపారు. ప్రతి నెల వెయ్యి మంది ఉద్యోగులు పదవీ విరమణ చేస్తుండటంతో రిటైర్మెంట్ ప్రయోజనాల కోసం భారీ వ్యయం అవుతోందని అన్నారు. అక్రమాలను అరికట్టి ఖజానాకు ఆదాయం పెంచడంలో ప్రభుత్వ ఉద్యోగులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. దళిత సమాజం అభివృద్ధికి విద్యే ప్రధాన మార్గమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యా రంగాన్ని ప్రక్షాళన చేసి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికపై హరీష్ రావు తీవ్ర విమర్శలు

**హైదరాబాద్, 6 మార్చి (నవజ్యోతి ప్రతినిధి) :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' పేరుతో అమలు చేస్తున్న 99 రోజుల యాక్షన్ ప్రోగ్రామ్‌పై బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు తీవ్ర విమర్శలు చేశారు. ఈ కార్యక్రమం ప్రజలకు ప్రయోజనం కలిగించేదిగా కాకుండా కేవలం ప్రచార కార్యక్రమంగా మాత్రమే నిర్వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండున్నర సంవత్సరాలు గడిచిపోయినా ప్రజలకు గణనీయమైన అభివృద్ధి కనిపించలేదని ఆయన వ్యాఖ్యానించారు. రెండున్నరేళ్ల పాలనలో చేసిన పనులేమీ లేకపోవడంతో ఇప్పుడు 99 రోజుల ప్రణాళిక పేరుతో మరో కార్యక్రమానికి తెరలేపారని హరీష్ రావు విమర్శించారు. గతంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి లక్షల సంఖ్యలో దరఖాస్తులు స్వీకరించినప్పటికీ అవి ఇంకా పరిష్కారం కాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కొత్త కార్యక్రమాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. రైతుల సమస్యల విషయంలో కూడా ప్రభుత్వం విఫలమైందని హరీష్ రావు ఆరోపించారు. కోతల కాలం వచ్చినప్పటికీ రైతు భరోసా అమలు కాలేదని, గత సీజన్‌కు సంబంధించిన పంట బోనస్ కూడా ఇవ్వలేదని విమర్శించారు. అంతేకాకుండా యూరియా సరఫరా విషయంలో కూడా ప్రభుత్వం విఫలమైందని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతులను నమ్మించి మోసం చేశారని ఆయన ఆరోపించారు. యువతకు ఉద్యోగాల విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకోలేదని హరీష్ రావు పేర్కొన్నారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత యువతను నిరాశపరిచారని అన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పి చివరకు అది 'జాబ్‌లెస్ క్యాలెండర్'గా మారిందని విమర్శించారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా ఇతర కార్యక్రమాల పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా ఆరోగ్యం, విద్య, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో కూడా పరిస్థితి మెరుగుపడలేదని ఆయన వ్యాఖ్యానించారు. ఆసుపత్రుల్లో సరైన మందులు లేవని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేకపోతున్నాయని, గ్రామాల్లో పారిశుద్ధ్యం కూడా దెబ్బతిన్నదని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ వంటి సాధారణ బాధ్యతలను కూడా పెద్ద కార్యక్రమంలా చూపిస్తూ ప్రచారం చేసుకోవడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన కొద్దిమందిని చూపిస్తూ ప్రచారం చేయడం కంటే, హామీలు అమలు కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్న లక్షలాది ప్రజల పరిస్థితిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. సంక్షేమం, అభివృద్ధిని పక్కనపెట్టి కేవలం ప్రచార కార్యక్రమాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ విధానాలపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, గ్రామ గ్రామాన ప్రజలు ప్రశ్నించేందుకు సిద్ధంగా ఉన్నారని హరీష్ రావు పేర్కొన్నారు.

# 99 రోజుల కార్యాచరణపై అధికారులకు దిశానిర్దేశం

**ఖమ్మం, 6 మార్చి (నవజ్యోతి ప్రతినిధి) :**



ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్య<క్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి 99 రోజుల కార్యాచరణ ద్వారా మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఖమ్మం జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు జిల్లా అధికారులు హాజరయ్యారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులకు కార్యక్రమం అమలు విధానంపై దిశానిర్దేశం చేశారు. 99 రోజుల కార్యక్రమంలో పారిశుద్ధ్యం, ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, రోడ్డు భద్రత, సంక్షేమం, పిల్లల రక్షణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువత మరియు క్రీడలు, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చేపడుతున్న ఈ ప్రణాళికలో అధికార, ప్రతిపక్ష పార్టీలను తేడా లేకుండా అందరూ భాగస్వాములు కావాలని మంత్రి అన్నారు. స్థానికంగా చేయాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు అందిస్తే ప్రభుత్వం ప్రాధాన్యత ఆధారంగా నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. అలాగే మార్చి 12న కొత్తగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, మేయర్లు, వార్డు కౌన్సిలర్లు, కార్పొరేటర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు.

# కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

**వరంగల్, మార్చి 6 (నవజ్యోతి ప్రతినిధి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంపై వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి మంత్రి కొండా సురేఖ జిల్లా యంత్రాంగంతో చర్చించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించనున్న 99 రోజుల కార్యక్రమంపై అధికారులు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేయాలని, గ్రామ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రులు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం చేపడుతున్న ఈ ప్రణాళికలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య భేదం లేకుండా అందరూ భాగస్వాములు కావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.

# ప్రజాపాలన అమల్లో ఉమ్మడి మెదక్ ముందుండాలి

**మెదక్, మార్చి 6 (నవజ్యోతి ప్రతినిధి) :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మెదక్ సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి ఈ సూచనలు చేశారు. ఈ సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సమర్థంగా చేరేలా అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం, తాగునీటి సరఫరా, విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధి, సోలార్ లైటింగ్ వంటి కీలక పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి తెలిపారు. అలాగే సింగూర్ ప్రాజెక్టులో డీ–సిల్టింగ్ పనులను వేగవంతం చేసి వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అమృత్ వంటి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి కేంద్ర నిధులు పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. 30 నుంచి 40 రోజుల్లో మరోసారి పురోగతిని సమీక్షిస్తామని ఆయన తెలిపారు.

# ఏఐజీ ఆస్పత్రిలో అత్యాధునిక పరికరం ప్రారంభం

- **డీప్ డైవ్ జాప్–ఎక్స్ యంత్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ**
- **దక్షిణ భారతంలో తొలిసారి ఏర్పాటు**
- **ఆధునిక వైద్య సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి**

**హైదరాబాద్, మార్చి 6 (నవజ్యోతి ప్రతినిధి)**




హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో దక్షిణ భారతదేశంలో తొలిసారిగా ప్రవేశపెట్టిన అత్యాధునిక న్యూరో ఆంకాలజీ డీప్ డైవ్ జాప్–ఎక్స్ పరికరాన్ని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ పద్మవిభూషణ్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్య రంగంలో ఆధునిక సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇలాంటి అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేయడానికి వందల కోట్ల రూపాయలు వెచ్చించాల్సి వస్తుందని తెలిపారు. వైద్య రంగంలో మెడికల్ మౌలిక వసతులు మరియు నిపుణులైన మానవ వనరులు ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని చెప్పారు. ప్రభుత్వం ప్రైమరీ, సెకండరీ, టెర్టియరీ ఆరోగ్య సేవలను బలోపేతం చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సామాన్యులకు ఉచితంగా ఎన్సీడీ క్లినిక్స్ ఏర్పాటు చేశామని, మొబైల్ స్క్రీనింగ్ కేంద్రాలను కూడా ప్రవేశపెట్టామని వెల్లడించారు. టీమ్స్ ఆసుపత్రులను పాత విధానంలో కాకుండా కార్పొరేట్ తరహాలో ఆధునిక సాంకేతికతతో సేవలు అందించేలా అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రతి 40 కిలోమీటర్ల పరిధిలో 104 ట్రామా కేర్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఎయిమ్స్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉన్న సదుపాయాలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అత్యాధునిక సాంకేతికతతో న్యూరో ఆంకాలజీ పరికరాన్ని ఏర్పాటు చేసిన ఏఐజీ ఆసుపత్రి యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- 99 రోజుల ప్రగతి ప్రణాళికతో ముందడుగు
- ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధికారులకు ఇన్-ఛార్జ్ మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ దిశానిర్దేశం



**నిజామాబాద్/కామారెడ్డి మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమం ఒక యజ్ఞంలా ప్రారంభమైంది. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లాల ఉన్నత స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్–ఛార్జ్ మంత్రి ధనసరి సీతక్క, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు కీలక దిశానిర్దేశం చేశారు.

### ప్రజల వద్దకే పాలన - మంత్రి సీతక్క

సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాబోయే 99 రోజులు అత్యంత కీలకమని, ప్రతి అధికారి ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు కేవలం ఏసీ గదులకే పరిమితం కాకుండా, గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే ఈ ప్రగతి ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని, ఉమ్మడి జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలను అభివృద్ధిలో నంబర్ వన్‌గా నిలపాలని పిలుపునిచ్చారు.





### అభివృద్ధిలో రాజీ పడొద్దు - షబ్బీర్ అలీ

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్‌లో ఉన్న తాగునీటి ప్రాజెక్టులు, రోడ్ల నిర్మాణాలు, మౌలిక సదుపాయాల పనులను ఈ 99 రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, పథకాలను పారదర్శకంగా అమలు చేయాలని సూచించారు. కొత్త పరిశ్రమల స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

### ఘన స్వాగతం.. అవగాహన సదస్సు

అంతకుముందు నిజామాబాద్ చేరుకున్న మంత్రి సీతక్కకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూల బొకే అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నిజామాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన 'మహిళా సాధికారత' సదస్సులో మంత్రి పాల్గొని, మహిళలకు అవకాశాలు కల్పించడం ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుం దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ఇలా త్రిపాఠి (నిజామాబాద్), ఆశిష్ సాంగ్వాన్ (కామారెడ్డి), కామారెడ్డి గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఒత్తిడితో చదవద్దు

## జిల్లా మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ రమణ



**భిక్నూర్/కామారెడ్డి మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :**

భిక్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మానసిక సమస్యలను అధిగమించాల్సిన తీరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మానసిక ఆరోగ్య నిపుణులు డాక్టర్ రమణ, ఎక్సైజ్ ఎస్సై దీపిక హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షల సమయంలో అనవసరమైన ఒత్తిడికి లోనుకాకూడదని సూచించారు. ఒత్తిడితో చదవడం వల్ల ప్రయోజనం ఉండదని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. మానసిక ప్రశాంతతతో చదివినప్పుడే అనుకున్న ఫలితాలు సాధించగలరని వారు పేర్కొన్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇలాంటి అవగాహన సదస్సులు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వర్కర్ రాహుల్, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాన్ని బహిష్కరించిన కౌన్సిలర్లు:

## కామారెడ్డి మున్సిపాలిటీలో ఉద్రిక్తత

**కామారెడ్డి, మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :**

కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం రసాభాసగా మారింది. మున్సిపాలిటీలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను గాలికొదిలేసి, ఆషామాషీగా ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడంపై బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ రాజేందర్ తీరును నిరసిస్తూ వారు సమావేశాన్ని బహిష్కరించి బయటకు వచ్చారు.

### సమస్యలు పట్టవా?: బీజేపీ కౌన్సిలర్ ఆకుల సుజిత

ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్ ఆకుల సుజిత మాట్లాడుతూ.. వార్డుల్లో పారిశుధ్యం, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలపై కనీసం ఒక్క సమీక్షా సమావేశం కూడా నిర్వహించకుండా, నేరుగా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమానికి పిలవడం సరికాదన్నారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మికంగా కార్యక్రమాలు ఎలా చేపడతారని ఆమె ప్రశ్నించారు. తక్షణమే స్పందించి రెండు రోజుల్లోగా మున్సిపల్ సమస్యలపై అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు, నిరసన తెలుపుతున్న కౌన్సిలర్లను మున్సిపల్ కమిషనర్ రాజేందర్ బుజ్జగించే ప్రయత్నం చేశారు. సమస్యలను పరిష్కరిస్తామని, సమావేశానికి హాజరుకావాలని కోరినప్పటికీ కౌన్సిలర్లు వినకుండా అక్కడి నుండి వెళ్ళిపోయారు. సరైన ప్రణాళిక లేకుండా ప్రజా ధనాన్ని వృథా చేస్తున్నారని ప్రతిపక్ష కౌన్సిలర్లు ఈ సందర్భంగా ఆరోపించారు.



# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

## లక్ష్మీదేవునిపల్లిలో ఘనంగా నిర్వహణ



**భిక్కనూరు, మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :**

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం లక్ష్మీదేవునిపల్లి గ్రామంలో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ మహోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నాయకత్వంలో పేదల సొంతింటి కల నెరవేరుస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు.

### పాల్గొన్న ముఖ్య నాయకులు:

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగారెడ్డి, గ్రామ కార్యదర్శి సుమలత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, తిమ్మారెడ్డి, బాపు రెడ్డి, అనిల్ రెడ్డి, రామ్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, ఏనుగు రాజి రెడ్డి మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మీరు ఈ వార్తను వెబ్ డెస్క్ ఫార్మాట్ (HTML) లో కూడా చూడాలనుకుంటున్నారా? ఆప్షన్ ఇస్తే కోడ్ సిద్ధం చేస్తాను.

# ఫరీద్‌పేటలో గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కెవిఆర్



**పల్వంచ/కామారెడ్డి మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :**

పల్వంచ మండలం ఫరీద్‌పేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి (కెవిఆర్) శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి గ్రంథాలయాన్ని పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞాన గనులని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు ఈ గ్రంథాలయం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు, యువత పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో ఇలాంటి విద్యా సంబంధిత సౌకర్యాలు ఉండటం వల్ల గ్రామీణ విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రొట్టె ముక్క గొంతులో ఇరుక్కుని వ్యక్తి మృతి

**నస్రుల్లాబాద్/కామారెడ్డి మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :**



మండల కేంద్రానికి సమీపంలోని దుర్కి గ్రామానికి చెందిన చిన్న మొగులయ్య అనే వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందారు. స్థానికులు మరియు పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 4వ తేదీ రాత్రి మొగులయ్య తన ఇంట్లో రొట్టె ముక్కలు తింటుండగా, అవి ఒక్కసారిగా గొంతులో ఇరుక్కుపోయాయి. దీంతో ఊపిరాడక తీవ్ర ఇబ్బంది పడుతూ బయటకు వచ్చి రోడ్డుపై పడిపోయి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. అయితే మృతికి గల కారణం కేవలం రొట్టె ముక్కేనా లేక ఇతర అనారోగ్య సమస్యలేమైనా ఉన్నాయా అనేది తెలియాల్సి ఉంది. మృతుడి భార్య ఎల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఎస్సై రాఘవేంద్ర స్పందిస్తూ.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# జైలులో ఉన్న బాన్సువాడ యువకులకు బీజేపీ నేతల భరోసా:

## మనోధైర్యం కోల్పోవద్దు



**బాన్సువాడ/కామారెడ్డి మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :**

బాన్సువాడ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఉద్రిక్తతల నేపథ్యంలో అరెస్ట్ అయ్యి, నిజామాబాద్ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న యువకులను శుక్రవారం బీజేపీ నేతలు పరామర్శించారు. రాష్ట్ర బీజేపీ నాయకులు కార్నే శ్రీనివాస్, హైకోర్టు అడ్వకేట్ గంగాధర్ గౌడ్ గారితో కలిసి జైలులో యువకులను ములాఖత్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారు యువకులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జైలుకు వెళ్ళినంత మాత్రాన భయపడాల్సిన అవసరం లేదని, చట్టపరమైన పోరాటం ద్వారా త్వరలోనే బయటకు వస్తారని భరోసా ఇచ్చారు. "ధైర్యంగా ఉండండి.. మీకు మేమున్నాం" అంటూ వారికి మనోధైర్యం కల్పించారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**మాదుగులపల్లి, మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :**

మండలంలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన పన్నీరు అనంతలక్ష్మి (40) అనారోగ్యంతో మృతి చెందగా, గ్రామ సర్పంచ్ చిట్యాల సునీత దానియేలు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో దాదాపు 100 మందికి ఈశ్వర బంధం కింద భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేసాని ప్రభాకర్ రావు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకాయల సతీష్ యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు సురేష్ యాదవ్, నాయకులు చిట్యాల యల్లయ్య, కేసాని రంగారావు, తిరుగుడు సోమయ్య, కొమ్ము బిక్షం, చింతకాయల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ నాగేశ్వరరావు



**బాన్సువాడ, మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :**

బాన్సువాడ మండలం బోర్లం ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) నాగేశ్వరరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. భోజనం నాణ్యతపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి బోధించాలని ఆదేశించారు. విద్యా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, గోపి, అయ్యంల సంతోష్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు లో ఉచిత సీసీటీవీ టెక్నీషియన్ శిక్షణ...

యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు.




**రంగారెడ్డి జిల్లా, మార్చ్ 06, ( నవజ్యోతి ప్రతినిధి శివరెడ్డి ) :**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు ప్రాంతంలో యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉచిత సీసీటీవీ టెక్నీషియన్ శిక్షణా కార్యక్రమం ప్రారంభించనున్నట్లు భారతీయ స్టేట్ బ్యాంక్ ఆధ్వర్యంలోని శిక్షణా సంస్థ సంచాలకులు ఎండి అలీఖాన్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం 2026 మార్చి 9వ తేదీ నుండి చిలుకూరు ఎస్బీఐ శిక్షణా కేంద్రంలో ప్రారంభం కానుందని పేర్కొన్నారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత భోజనం, ఉచిత హాస్టల్ సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. శిక్షణ పూర్తి చేసిన అనంతరం అభ్యర్థులకు ఉచిత టూల్ కిట్ కూడా అందజేయబడుతుందని వెల్లడించారు. ఈ శిక్షణలో పాల్గొనదలచిన అభ్యర్థులు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ముఖ్యంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కు చెందిన యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు చిలుకూరు ఎస్బీఐ శిక్షణా కేంద్రాన్ని ప్రత్యక్షంగా సంప్రదించవచ్చు లేదా 9550606019, 8500165190, 7981951167 నంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఎండి అలీఖాన్ తెలిపారు. యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయాలని ఆయన కోరారు.

## పెళ్లి గొడవతో విషాదం.. తల్లి మృతి, కూతురు ఆసుపత్రిలో

క్షణికావేశం కుటుంబాన్ని ఛిద్రము చేసింది




**కుత్బుల్లాపూర్ మార్చ్ 6: (టి. నవీన్ కుమార్ నవజ్యోతి ప్రతినిధి)**

పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ జీడిమెట్ల పరిధిలో దాంపత్య కలహం విషాదానికి దారితీసిన ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా నివసించే బురని మౌనిక (29) మరియు ఆమె భర్త బురని భాను తేజ మధ్య పెళ్లి విషయమై ఈ నెల 4న గొడవ జరిగింది. మాటామాట పెరగడంతో మౌనిక తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సమాచారం. మనస్తాపంతో ఆమె ముందుగా తెచ్చుకున్న పొలాల్లో చల్లే పురుగుల మందును తాగి, తన 7 సంవత్సరాల కూతురు హాసినికి కూడా తాగించినట్లు తెలిసింది. విషయం గమనించిన భర్త భాను తేజ వెంటనే తల్లి, కూతురు ఇద్దరినీ చికిత్స నిమిత్తం సుచిత్రలోని రాష్ ఆసుపత్రికి తరలించాడు. అక్కడ చికిత్స పొందుతున్న మౌనిక పరిస్థితి విషమించడంతో శుక్రవారం (మార్చి 6) తెల్లవారుజామున సుమారు 2.29 గంటలకు ఆమె మృతి చెందినట్లు ఆసుపత్రి వైద్యులు ధృవీకరించారు. కాగా ఆమె కుమార్తె హాసినికి ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ ఘటనపై పెట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నవజ్యోతి కథనం ఫలితం

# చెత్త గుట్టలు తొలగింపు

- **పత్రికలో వార్త...వెంటనే శుభ్రం చేసిన సానిటేషన్ సిబ్బంది**
- **ప్రజల సమస్యపై నవజ్యోతి గళం...చెత్త తొలగింపు**

**కుత్బుల్లాపూర్, మార్చ్ 6:(నవ జ్యోతి ప్రతినిధి టి.నవీన్ కుమార్)**




దుండిగల్ సర్కిల్ పరిధిలోని గండి మైసమ్మలో బాలాజీ కాలనీ మరియు బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ సమీప ప్రాంతాల్లో చెత్త సమస్యపై "చెత్తను వేయొద్దంటూ హెచ్చరికలు...అదే బోర్డు ముందు చెత్త గుట్టలు" అనే శీర్షికతో నవజ్యోతి పత్రికలో ప్రచురితమైన కథనం అధికారుల్లో కదలిక తీసుకొచ్చింది. పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన దుండిగల్ సర్కిల్ సానిటేషన్ అధికారులు వెంటనే అక్కడ పేరుకుపోయిన చెత్తను తొలగించే చర్యలు చేపట్టారు. సర్కిల్ సిబ్బంది ప్రత్యేకంగా శుభ్రత కార్యక్రమం నిర్వహించి రోడ్లపై పేరుకుపోయిన చెత్త గుట్టలను పూర్తిగా తొలగించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఉపశమనం పొందారు. సమస్యను వెలుగులోకి తీసుకొచ్చిన నవజ్యోతి పత్రికకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సమస్యపై వెంటనే స్పందించి చెత్తను తొలగించిన సానిటేషన్ అధికారులకు కూడా ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి సమస్యలు మళ్లీ తలెత్తకుండా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే ప్రజలు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా శుభ్రతను కాపాడాలని అధికారులు సూచించారు.

## లింగ సమానత్వంతోనే మహిళల సాధికారత సాధ్యం

**టి. సౌజన్య, బి సి ఐ జండర్ మేనేజర్**



**ఎల్కతుర్తి /మార్చ్ 6 నవ జ్యోతి హనుమకొండ ప్రతినిధి**

శుక్రవారం ఎల్కతుర్తి మండలం జగన్నాథ్‌పూర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బి సి ఐ (బెటర్ కాటన్ ఇనిసేటివ్) యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. ఈ సంవత్సరం మహిళా దినోత్సవ థీమ్ "ఇస్తేనే పొందగలం, అని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం సందర్భంగా బీసీ ఐ జెండర్ మేనేజర్ టి. సౌజన్య మాట్లాడుతూ మహిళా కూలీల హక్కులు, సమాన వేతనం, సురక్షితమైన పని వాతావరణం మరియు లింగ సమానత్వం గురించి మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలు తమ హక్కులను తెలుసుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నారు. అలాగే కుటుంబంలోనూ, పని ప్రదేశంలోనూ మహిళలకు సమాన గౌరవం మరియు అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కె వి కె హోమ్ సైంటిస్ట్ ప్రశాంతి మాట్లాడుతూ, మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, పొదుపు అలవాటు పెంచుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు. మహిళల ఆరోగ్యం, పోషణ మరియు ఆర్థిక స్వావలంబన కుటుంబ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఉత్తమ మహిళలను గుర్తించి సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో మహిళలు పాటలు పాడుతూ తమ అనుభవాలను పంచుకు న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజాల యాదగిరి, ఆశా వర్కర్ల్ ,అంగ న్వాడీ మాస్టర్, ఫీల్డ్ ఫెసిలిటేటర్స్ రఘు, మౌనిక, లత, రాజేందర్ మరియు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో హక్కులపై అవగాహన పెంపొందించడంతో పాటు మహిళల సాధికారతకు ప్రోత్సాహం లభించింది.

## బీఆర్ఎస్‌లో అంతర్గత కుట్రలపై విచారణ జరపాలి

- **మాజీ సర్పంచ్**
- **పులిగిల్ల ప్రకాష్ చారి**
- **స్వంత పార్టీ నాయకులే గడ్డపోతారంలో 15వ వార్డు అభ్యర్థిని ఓడించారు**



**పటాన్చెరు(గడ్డపోతారం), మార్చ్ 06(నవజ్యోతి ప్రతినిధి శేఖర్ ):**

గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్యపల్లి 15వ వార్డు గత మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో జరిగిన పరిణామాలపై గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి స్పందించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన పులిగిల్ల శ్రీనివాస్ ఓటమికి స్వంత పార్టీ నాయకులే కారణమయ్యారని ఆరోపించారు.పార్టీ లోపలే కుట్రలు జరిగి శ్రీనివాస్ ఓటమికి దారి తీసిందని, ఇంటి దొంగలే ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై గ్రౌండ్ లెవెల్‌లో పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాలి కానీ స్వంత పార్టీ నాయకులే మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కూడా నివేదిక పంపించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌కు ఎన్నికల సమయంలో సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసినా కొంతమంది నాయకులు కుట్రలు చేసి ఓడించారని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను పాటించని వారిని బహిష్కరించాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే కృషితో గడ్డపోతారం మున్సిపాలిటీ చైర్మన్ పదవిని బీఆర్ఎస్ కైవసం చేసుకుందని, భవిష్యత్తులో అభివృద్ధి పనుల్లో ముందుండేలా పనిచేస్తామని పులిగిల్ల ప్రకాష్ చారి స్పష్టం చేశారు.

# గడ్డపోతారం మున్సిపల్‌లో చైర్‌పర్సన్ పదవిపై వివాదం

- **పదవి ఇవ్వలేదంటూ కౌన్సిలర్ నీరుడి ప్రభావతి శ్రీనివాస్ ఆరోపణలు**
- **ప్రకాశ్ చారి కుట్రల వల్లే చైర్మన్ పదవి దక్కలేదని విమర్శలు**



**పటాన్చెరు(గడ్డపోతారం), మార్చ్ 06(నవజ్యోతి ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపల్ పరిధిలో చైర్‌పర్సన్ పదవిపై వివాదం చెలరేగింది. బీఆర్ఎస్ తరఫున చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఉన్న తనకు అన్యాయం జరిగిందని కౌన్సిలర్ నీరుడి ప్రభావతి శ్రీనివాస్ తీవ్ర ఆరోపణలు చేశారు. శుక్రవారం గడ్డపోతారంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత గడ్డపోతారం మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి తమకే ఇస్తామని బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం, మాజీ మంత్రి హరీష్ రావు, పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, సీనియర్ నాయకులు బాల్‌రెడ్డి తదితరులు హామీ ఇచ్చారని తెలిపారు. గతంలో రెండు సార్లు గడ్డపోతారం సర్పంచ్‌గా పనిచేసి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నామని పేర్కొన్నారు. అయితే ఒక ఎస్సీ మహిళ తన స్వగ్రామంలో చైర్‌పర్సన్ పదవిపై కూర్చుంటే ఓర్వలేక మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి కుట్రలు పన్ని తనకు పదవి రాకుండా చేశారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో తమపై క్రాస్ ఓటింగ్ జరిగినప్పటికీ ప్రజల మద్దతుతోనే తాము విజయం సాధించామని తెలిపారు. తన కుమారుడు ఎన్నికల్లో ఓడిపోవడానికి తమనే కారణమని ప్రకాష్ చారి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ప్రకాశ్ చారి కి ధైర్యం ఉంటే గ్రామం లోని ఆంజనేయస్వామి ఆలయంలో పచ్చి బట్టలతో ప్రమాణం చేయాలని, తాను కూడా అదే విధంగా ప్రమాణం చేయడానికి సిద్ధమని సవాల్ విసిరారు. అక్రమ మార్గాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన భూములను ఆక్రమించి వందల కోట్ల రూపాయలు సంపాదించాడని, తన రాజకీయ భవిష్యత్తుకు తాము అడ్డుగా మారతామనే భయంతో చైర్‌పర్సన్ పదవి రాకుండా కుట్రలు చేశాడని ప్రభావతి శ్రీనివాస్ ఆరోపించారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

**పటాన్చెరు(గుమ్మడిదల),మార్చ్ 06 (నవజ్యోతి ప్రతినిధి)**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ యాట నర్సమ్మ భర్త యాట రామచంద్రయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. యాట రామచంద్రయ్య మరణంపై వారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చాకలి ప్రకాష్, సత్యనారాయణతో పాటు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై

# అవగాహన సదస్సు

- కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**శేరిలింగంపల్లి.మార్చి 6: ( నవజ్యోతి ప్రతినిధి)**




ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం రంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన వివిధ శాఖల అధికారులకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ పి.మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్లు నారాయణ రెడ్డి, మను చౌదరి, దీపక్ తివారి, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించి ప్రధాన అంశాలపై చర్చించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్య క్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు మంచి పేరు వస్తుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి ఐటీ, పరిశ్రమల మరియు వాణిజ్య శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా పని చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో జవాబుదారీ తనంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. 99 రోజుల పాటు చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ అందని వారిని గుర్తించి నిర్లక్షం వహించకుండా అమలు కాని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు. శాసనమండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 99 రోజుల పాటు చేపట్టే ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో 10 అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకుప్రజల వద్దకే అధికారులు వస్తున్నారన్నారు. ఇప్పటికీ రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లను కేటాయించేం దుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 హామీలను నెరవేర్చే దిశగా పని చేస్తామ న్నారు. జిల్లాలోని 8 నియోజకవర్గాలకు నోడల్ అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో అధికారులను సమన్వయం చేసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. హౌసింగ్ ద్వారా ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు చెల్లింపులు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీల్లో నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అవగాహన సమావేశంలో శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, కాలే యాదయ్య, వీర్లపల్లి శంకరయ్య, వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డిలతో పాటు వివిధ శాఖల చైర్మన్లు, జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం...



- శంకర్ పల్లి పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలి: డా. టి.కె. శ్రీదేవి

**రంగారెడ్డి జిల్లా, మార్చి 6 (నవజ్యోతి ప్రతినిధి శివారెడ్డి ) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం శుక్రవారం శంకర్ పల్లి మున్సిపాలిటీలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఉదయం 5:30 గంటలకు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ సెక్రటరీ, సీడీఎంఏ డా. టి.కె. శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శంకర్ పల్లి మున్సిపాలిటీలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలందరూ చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పట్టణ పరిశుభ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా జాగ్రత్త పడాలని, తడి చెత్త – పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించాలని సూచించారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే శంకర్ పల్లి పట్టణం జాతీయ స్థాయిలో అవార్డులు సాధించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ కే. ఫల్గుణ్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్‌పర్సన్ జూలకంటి శ్వేత పాండురంగ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ యోగేష్, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, మున్సిపల్ డీఈ యాదయ్య, మున్సిపల్ ఏఈ నరేష్, మెప్మా ఆర్పీలు, పారిశుద్ధ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# యాదవుల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా అందరం కలిసి పని చేద్దాం



- అఖిల భారత మహాసభ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా కోర్నాని దుర్గా నియామకం
- అఖిలభారత యాదవ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చింకా నారాయణ

**దెందులూరు మార్చి 6 నవజ్యోతి ప్రతినిధి**

యాదవుల అభివృద్ధి సంక్షేమానికి యాదవులు విద్యా వైద్యం సేవా రాజకీయ ఆర్థిక అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోనే అఖిల భారత యాదవ మహాసభ కమిటీ పని చేస్తుందని అఖిల భారత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణ రావు అన్నారు. శుక్రవారం విజయవాడ సమీపంలోని కానూరులో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యాలయం నందు అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణరావు యాదవ్ చేతుల మీదుగా పశ్చిమ గోదావరి జిల్లా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా మహిళా అధ్యక్షురాలుగా తణుకు గ్రామానికి చెందిన, యాదవ సంఘం సీనియర్ మహిళా నాయకురాలు కోర్నాని దుర్గ కి నియామక పత్రాన్ని నారాయణరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పెద్ది బోయిన శ్రీనివాస్ యాదవ్ రాష్ట్ర యూత్ జనరల్ సెక్రటరీ సూర్య యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షు లు రామకృష్ణ యాదవ్ పాల్గొనడం జరిగింది.

# సీఎంను కలిసిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని

**అమరావతి, మార్చి 6 (నవజ్యోతి ప్రతినిధి) :**

ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలను ముఖ్య మంత్రికి వివరించారు. పులిచింతల ప్రాజెక్టు నిర్వాసిత ప్రాంతమైన మాచవరం మండలం వేమవరం గ్రామంలోని బాధితులకు వన్ టైమ్ సెటిల్మెంట్ కింద రూ.6 కోట్ల నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే దాచేపల్లిలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలకు పది ఎకరాల స్థలం కేటాయించిన నేపథ్యంలో హాస్టల్, భవనాల నిర్మాణం మరియు అభివృద్ధి కోసం రూ.50 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పిడుగురాళ్లలో డిగ్రీ కళాశాల స్థాపన అవసరాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

# ప్రజా పాలన కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయాలి



**డీసీ శ్రీపాధ రామేశ్వర్**

**ప్రజలకు చేరువలో పాలన**

**కుత్బుల్లాపూర్, మార్చ్ 6:(టి. నవీన్ కుమార్ నవజ్యోతి ప్రతినిధి)**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంను సమర్ధవంతంగా అమలు చేయాలని గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీపాధ రామేశ్వర్ అధికారులకు సూచించారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వివిధ విభాగాల అధికారులకు, సిబ్బందికి కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రతి రోజు కార్యక్రమాలు నిర్వహించి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సూచించిన ఫార్మాట్‌లలో నివేదికలను సమయానికి సమర్పించాలని ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజలకు చేరువై సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సర్కిల్ పరిధిలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, యూసీడీఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**ఫ్రైడే డ్రైడే కార్యక్రమంతో దోమల నివారణపై అవగాహన**

ఇదిలా ఉండగా, ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా గాజులరామారం సర్కిల్ పరిధిలోని బాలయ్య బస్తి మరియు వీఎస్ఆర్ సెలెస్టియల్ టవర్స్ ప్రాంతాల్లో దోమల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కాలనీల్లో పర్యటించి, నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రజలకు సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించాలంటే ప్రతి ఇంటి వద్ద శుభ్రత పాటించడం అత్యంత అవసరమని డిప్యూటీ కమిషనర్ శ్రీపాధ రామేశ్వర్ తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# మహిళలకు సమాన వేతనం కోసం 'హ్యాపీ ఉమెన్స్ పే' ప్రచారం

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్మాణాత్మక మార్పుల కోసం జనరాలి సెంట్రల్ ఇన్సూరెన్స్ పిలుపు

GENERALI Central
INSURANCE

**హైదరాబాద్, మార్చి 6, నవజ్యోతి ప్రతినిధి:**

గ్లోబల్ ఇన్సూరెన్స్ దిగ్గజం జనరాలి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్త భాగస్వామ్య సంస్థ అయిన జనరాలి సెంట్రల్ ఇన్సూరెన్స్ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "హ్యాపీ ఉమెన్స్ పే" పేరుతో ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించినట్టు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. మహిళలకు సమాన పనికి సమాన వేతనం అందించాలనే లక్ష్యంతో ఈ ప్రచారం చేపట్టినట్లు సంస్థ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా సమానత్వంపై చర్చలు పెరుగుతున్నప్పటికీ, మహిళలు ఇప్పటికీ అదే పనికి పురుషుల కంటే తక్కువ వేతనం పొందుతున్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయని, కోవిడ్ మహమ్మారి తర్వాత ఈ వ్యత్యాసం మరింత పెరిగినట్లు నివేదికలు సూచిస్తున్నాయని, ఈ నేపథ్యంలో కేవలం ప్రతీకాత్మక కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాకుండా, వేతన సమానత్వం వంటి నిర్మాణాత్మక మార్పులు అవసరమని సంస్థ పేర్కొంది. భారతదేశంలో మహిళలు పురుషుల వేతనంలో సుమారు 65 శాతం మాత్రమే సంపాదిస్తున్నారని, దేశంలో జెండర్ పే గ్యాప్ సుమారు 35 శాతంగా ఉన్నట్లు సంస్థ వెల్లడించింది. ఈ సందర్భంగా జనరాలి సెంట్రల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అనుప్ రావు మాట్లాడుతూ, సమాన పనికి సమాన వేతనం ఒక లక్ష్యం కాకుండా ప్రతి సంస్థలో సాధారణ ప్రమాణంగా ఉండాలని అన్నారు. సంస్థలు దీనిని అమలు చేస్తే ఉద్యోగుల మధ్య విశ్వాసం పెరిగి, బలమైన బృందాలు ఏర్పడతాయని తెలిపారు. "హ్యాపీ ఉమెన్స్ పే" ప్రచారంలో భాగంగా 15 మంది మహిళల స్వరాలతో రూపొందించిన స్లామ్ పోయెట్రీ వీడియోను విడుదల చేశారు. పూలు, శుభాకాంక్షలతో మాత్రమే మహిళా దినోత్సవాన్ని జరుపుకోవడం కాకుండా, వేతన సమానత్వం వంటి కీలక అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని ఈ ప్రచారం ద్వారా తెలియజేస్తున్నట్లు సంస్థ పేర్కొంది. ఈ ప్రచారాన్ని డిజిటల్, సోషల్ మీడియా, ప్రింట్ మరియు ఔట్-ఆఫ్-హోమ్ (OOH) వేదికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు సంస్థ వెల్లడించింది.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**మాడుగులపల్లి, మర్చి 06 (నవజ్యోతి ప్రతినిధి)**



మండలంలోని కుక్కడం గ్రామంలో ఆవుల మల్లేష్ (41) అనే వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యకి బానిసై భార్యతో తరచూ గొడవలు జరుగుతున్నాయని సమాచారం. గురువారం భార్య శైలజాను కొట్టడంతో ఆమె యల్లమ్మగూడెం గ్రామంలోని తన తల్లి ఇంటికి వెళ్లిపోయింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మల్లేష్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకున్నాడు. శుక్రవారం ఉదయం తమ్ముడు వెంకన్న గమనించి కుటుంబ సభ్యులకు తెలిపాడు. భార్య ఫిర్యాదు మేరకు మాడుగులపల్లి ఎస్.ఐ కృష్ణయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు.

# ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం



మిర్యాలగూడ, మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి)

పురపాలక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలు, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని కౌన్సిలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ పట్టణ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దూలపల్లి అటవీ అకాడమీలో మహిళా దినోత్సవ వేడుకలు

- అడవుల కాపాడే 'హరిత రాణులు'కు గౌరవ వందనం
- ధైర్యం.. అంకితభావం.. అడవుల కాపాడటంలో మహిళల ముందంజ

కుత్బుల్లాపూర్ మార్చ్ 6: (టి. నవీన్ కుమార్ నవజ్యోతి ప్రతినిధి)

తెలంగాణ అటవీ శాఖ ఆధ్వర్యంలో దూలపల్లి అటవీ అకాడమీలో "గ్రీన్ క్వీన్స్ (హరిత రాణులు)" పేరుతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అడవుల సంరక్షణలో విశేష సేవలందిస్తున్న మహిళా సిబ్బందిని ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ పనితీరు కనబరిచిన 25 మంది మహిళా అటవీ సిబ్బందికి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. అటవీ అకాడమీ డైరెక్టర్ ప్రియాంక వర్గీస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అటవీ దళాల ముఖ్య సంరక్షణాధికారిణి (PCCF & HoFF) డాక్టర్ సీ. సువర్ణ, అదనపు డీజీ స్వాతి లక్రా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి





ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీ. సువర్ణ మాట్లాడుతూ మహిళా దినోత్సవం కేవలం మహిళలకే పరిమితమైన కార్యక్రమం కాదని, పురుషులు కూడా ఇందులో భాగస్వాములై సమానత్వ భావనను బలపరచాలని తెలిపారు. మహిళలు శారీరకంగా కొంత బలహీనంగా కనిపించినా మానసికంగా ఎంతో దృఢంగా ఉంటారని పేర్కొన్నారు. అటవీ శాఖలో బీట్ ఆఫీసర్లుగా పనిచేసే ఉద్యోగుల్లో ఉద్యోగాన్ని వదిలి వెళ్లిన వారిలో ఎక్కువ మంది పురుషులే ఉన్నారని, మహిళలు మాత్రం ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటూ విధులను సమర్థంగా నిర్వర్తిస్తున్నారని అన్నారు. అటవీ సంరక్షణలో మహిళా ఫ్రంట్‌లైన్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె తెలిపారు. అడవుల్లో నిరంతరం పనిచేయడం ద్వారా అనుభవం, నైపుణ్యాలు పెంపొందించుకుని బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. అదనపు డీజీ స్వాతి లక్రా మాట్లాడుతూ యూనిఫామ్‌లో విధులు నిర్వర్తిస్తున్న మహిళలను చూడటం గర్వకారణమని పేర్కొన్నారు. పోలీస్, వైద్య, అటవీ శాఖలతో పాటు పలు రంగాల్లో మహిళలు ధైర్యంగా సేవలందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ వన్య సంరక్షణాధికారి వినయ్ కుమార్, పీసీసీఎఫ్ సీనియర్ అధికారి రత్నాకర్ జౌహారీ, అటవీ అభివృద్ధి సంస్థ ఎండీ సునీత ఎం. భగవత్, సీసీఎఫ్ (CAMPA) క్షితిజ, సీనియర్ అటవీ అధికారులు అర్పణ, శ్రీలక్ష్మి, ప్రవీణ, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ రేఖ భాను తదితరులు పాల్గొన్నారు.

# ట్విట్టర్ ఫిర్యాదుతో కదిలిన అధికారులు..





- అంబేద్కర్ కాలనీలో డ్రైనేజీ సమస్యకు తాత్కాలిక పరిష్కారం

పటాన్చెరు,మార్చ్ 06 (నవజ్యోతి ప్రతినిధి) :

పటాన్చెరు పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో డ్రైనేజీ ఉప్పొంగి రోడ్డుపైకి, ఇళ్లలోకి ప్రవహిస్తున్న సమస్యపై స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానికులు తెలియజేయడంతో ఎండీఆర్ ఫౌండేషన్ ట్విట్టర్ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై స్పందించిన సంబంధిత అధికారులు వెంటనే సిబ్బందిని అక్కడికి పంపించి డ్రైనేజీ సమస్యను తాత్కాలికంగా పరిష్కరిం చారు. అయితే ఈ సమస్య తరచూ వస్తోందని కాలనీవాసులు వాపోతున్నారు. గతంలో డ్రైనేజీ లెవెల్స్ సరిగా పరిశీలించకుండా పనులు చేయడం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. సమస్యను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎండీఆర్ ఫౌండేషన్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండే సంస్థగా ఎండీఆర్ ఫౌండేషన్‌ను స్థానికులు అభినందించారు.

# తారా కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ ప్రారంభోత్సవం

సంగారెడ్డి, మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :

తార ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తున్న "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ప్రవీణ తెలిపినారు. ప్రత్యేకంగా విద్యాశాఖ అభివృద్ధికై ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమములో భాగంగా 10 రోజుల అభివృద్ధి ప్రణాళికను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఈ పది రోజుల్లో చేపట్టి చేపట్టవలసిన అన్ని కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహిస్తామని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. మొదటి రోజైన శుక్రవారం కార్యక్రమంలో భాగంగా అధ్యాపక బృందము, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్సీసీ క్యారెట్లు, విద్యార్థిని విద్యార్థులు కళాశాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం జరిగిందని, కళాశాలలో వృధాగా పేరుకుని పోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగిందని, దీనివల్ల పర్యావరణ పరిశుభ్రత ఏర్పడి పర్యావరణంలో సమతుల్యత ఏర్పడడానికి అవకాశం ఉంటుందని తెలిపినారు .ఈ పది రోజులలో నిర్వహించవలసిన కార్యక్రమ ప్రణాళికను తయారు చేసుకోవడం జరిగిందని తెలిపినారు. ఈ పది రోజుల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా కళాశాలలో అన్ని రకాలైన రికార్డులను తయారు చేయడము, సైన్స్ విభాగాల లేబరేటరీ సదుపాయాలను మెరుగుపరచడం, కళాశాలలో వివిధ విభాగాలలో చేయవలసిన రిపేర్లను చేయించడం జరుగుతుందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందము ఎన్ఎస్ఎస్ అధికారులు ఎన్సిసి అధికారి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






# తార కళాశాలలో ముగిసిన రెండు రోజుల జాతీయ సదస్సు

సంగారెడ్డి, మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :

తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో కంప్యూటర్ సైన్స్ విభాగము, జీవశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ద ఫ్యూచర్ ఆఫ్ లైఫ్ సైన్స్ ఇంటెగ్రేటింగ్ కాంపిటేషనల్ ఇంటెలిజెన్స్ అండ్ బయోలాజికల్ రీసెర్చ్ అనే అంశముపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. తారా కళాశాలలో రెండు రోజులపాటు జరిగిన జాతీయ సదస్సులో దేశములోని వివిధ విశ్వవిద్యాలయాలు, రాష్ట్రములోని వివిధ విశ్వవిద్యాలయాలు నుండి వచ్చిన అధ్యాపకులు, పరిశోధకులు పై అంశముపై తమ పరిశోధనా పత్రాలను జాతీయ సదస్సులో సమర్పించడం జరిగిందని త్వరలో ఈ పరిశోధనా పత్రాలకు సంబంధించి ఐఎస్బిఎన్ నంబర్తో ప్రత్యేక మ్యాగజిన్ ను విడుదల చేస్తామని తెలిపినారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ బాల భాస్కర్, ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ ఉపన్యాసాలు, కాంపిటేషనల్ బయాలజీ ఎడిటింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ బయోరీ మెడిటేషన్ వంటి అంశాలపై ప్రత్యేక చర్చలను నిర్వహించడం జరిగిందని ప్రధానంగా జీవశాస్త్ర పరిశోధనలో కాంపిటేషన్ల పద్ధతుల ప్రాముఖ్యతను జీవశాస్త్రంపై వాటి ప్రభావాలను తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కన్వీనర్ డాక్టర్ నాగప్రసాద్, కో కన్వీనర్ డాక్టర్ వై.రమేష్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ మిథున్ కుమార్ రాథోడ్, కళాశాల అధ్యాపక బృందము, ఎమ్మెస్సీ జువాలజీ, కంప్యూటర్ సైన్స్ విద్యార్థిని విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ పీటర్స్ పాఠశాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు

సంగారెడ్డి, మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :

సంగారెడ్డిలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేటి కాలంలో చాలాచోట్ల అగ్ని ప్రమాదాలు జరుగుతుండడం గమనిస్తున్నాము. గ్యాస్ సిలిండర్ విషయంలో, షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి సంగారెడ్డి పట్టణంలోని అగ్నిమాపక శాఖ అధికారి భిక్షపతి తగిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలిపారు. చక్కని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది నాగిరెడ్డి, యాదగిరి, యాదయ్య, రవి, రత్నం, ఇక్బాల్, శ్రీకాంత్ గౌడ్, ప్రధాన ఉపాధ్యాయులు రవి కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# గీతంలో రోబోటిక్స్, ఏఐ ల్యాబ్స్

- లాంఛనంగా ప్రారంభించిన మహీంద్రా సీనియర్ జీఎం అనిల్ కుమార్

సంగారెడ్డి, మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లో రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) లాబొరేటరీని జహీరాబాద్ లోని మహీంద్రా & మహీంద్రా ఆటోమోటివ్ డివిజన్ ప్లాంటు అధిపతి, సీనియర్ జనరల్ మేనేజర్ (తయారీ) అనిల్ కుమార్ మహేంద్రకర్ శుక్రవారం ప్రారంభించారు. స్మార్ట్ మాన్యుఫ్యాక్చరింగ్ ల్యాబ్ భావనను మహేంద్రకర్ ప్రశంసించడమే గాక, పారిశ్రామిక అనువర్తనాలతో విద్యాభ్యాసాన్ని అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. నిపుణుల ఉపన్యాసాలు, ఆచరణాత్మక శిక్షణను అందించడానికి మహీంద్రా ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులను కూడా ఇక్కడకు పంపుతామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. తమ పారిశ్రామిక ఉత్పత్తులను స్వయంగా పరిశీలించి, ఉత్పత్తి సంస్థను సందర్శించిన అనుభూతిని సొంతం చేసుకోవడానికి గీతం విద్యార్థులు తమ కర్మాగారాన్ని సందర్శించాలని ఆయన ఆహ్వానించారు. గీతంతో అంకురించిన అనుబంధాన్ని మహేంద్రకర్ గుర్తుచేసుకుంటూ, తమ ప్లాంట్ లో ఫ్యాకల్టీ ఇంటర్న్ షిప్ కోసం గీతం అధికారులు తమను సంప్రదించినప్పుడు, తొలుత ఒకింత విస్మయానికి గురయ్యామని చెప్పారు. రెండు బ్యాచులుగా గీతం అధ్యాపకులు తమ వద్ద శిక్షణ పొందారని, వారికి తమ పరిశ్రమపై లోతైన అవగాహన ఏర్పడడంతో పాటు, మెరుగైన విద్యా దృక్పథాలు వచ్చాయన్నారు. ఇది తమకు కూడా ఉపకరిస్తుందన్న విశ్వాసం వెలిబుచ్చారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, కోర్ ఇంజనీరింగ్ మాజీ డీన్ ప్రొఫెసర్ వి.ఆర్.శాస్త్రి, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి సమక్షంలో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. అంతర్ విభాగ అధ్యయనం, ఆవిష్కరణ, పరిశోధనల కోసం ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని వారు విద్యార్థులను ప్రోత్సహించారు.మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం స్థాపించిన ఈ ప్రయోగశాల, రోబోటిక్ వ్యవస్థల రూపకల్పన, ప్రోగ్రామింగ్, నిర్వహణలో విద్యార్థులకు ఆచరణాత్మక అనుభవాన్ని అందించడం ద్వారా రోబోటిక్స్, ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు, స్మార్ట్ తయారీలో ఆచరణాత్మక అభ్యాసం, పరిశోధనలను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి. శ్రీనివాస్, రోబోటిక్స్–ఏఐ లాబొరేటరీ ప్రొఫెసర్ ఇన్ ఛార్జి డాక్టర్ ఎ.కిరణ్ కుమార్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సంయుక్తంగా సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సాంకేతిక ఆధారిత విద్య, పరిశ్రమ సంబంధిత నైపుణ్య అభివృద్ధికి గీతం యొక్క నిబద్ధతలో ఈ కొత్త సౌకర్యం మరో ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.



# విద్యార్థుల చదువు సినిమా షూటింగులు ముఖ్యమా...

## విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న రేవతి హై స్కూల్ యజమాన్యంపై చర్యలు ఎక్కడ?.

- పరీక్షల ముందు సినిమా షూటింగ్ కలకలం.
- శంకర్ పల్లి రేవతి హైస్కూల్‌లో ఆందోళనకర పరిస్థితి.
- ఇది పాఠశాలనా? లేక షూటింగ్ స్థలమా? అని తల్లిదండ్రుల ప్రశ్న.
- షూటింగ్ కు సంబంధించి విద్యాశాఖ అధికారులు అనుమతి ఉందా?.
- ఉంటే షరతులతో ఇచ్చారా లేక ముందస్తు అనుమతి లేకుండానే జరుగుతుందా?.
- విద్యార్థుల భవిష్యత్తు ప్రాధాన్యత కాదా? లేక వాణిజ్య ప్రయోజనాలే ముఖ్యమా?.
- జిల్లా విద్యాశాఖ, స్థానిక అధికారులు తీసుకునే నిర్ణయం ఏమిటో చూడాల్సి ఉంది.







**చేవెళ్ల, మార్చ్ 06, (నవజ్యోతి ప్రతినిధి శివారెడ్డి ) :**

విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మరో పది రోజుల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో శంకర్ పల్లి ప్రాంతంలోని రేవతి హై స్కూల్ లో జరిగిన పరిణామాలు తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రశాంతంగా ఉండాల్సిన పాఠశాల ప్రాంగణంలో సినిమా షూటింగ్‌కు ఏర్పాట్లు చేయడం స్థానిక తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థులు చివరి దశలో రివిజన్‌పై దృష్టి సారించాల్సిన సమయంలో స్కూల్ ఆవరణలో షూటింగ్ సెట్స్ ఏర్పాటు కావడం, వాహనాల రాకపోకలు, బాహ్య వ్యక్తుల సందడి ఇవి చదువుపై ప్రభావం చూపించే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల ముందు పిల్లలకు ప్రశాంత వాతావరణం కల్పించాల్సింది పోయి, సినిమా చిత్రీకరణకు అనుమతి ఇవ్వడం సరైన నిర్ణయమా? అని వారు ప్రశ్నిస్తున్నారు. పదో తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితంలో కీలక మలుపు. ఈ సమయంలో ఏ చిన్న అంతరాయం జరిగినా అది వారి ఏకాగ్రతను దెబ్బతీసే ప్రమాదం ఉంది. ముఖ్యంగా షూటింగ్ వాతావరణం వల్ల పిల్లల దృష్టి చదువుపై నుంచి మారే అవకాశం ఉందని కొందరు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యవహారంలో పాఠశాల కారస్పాండెంట్ తీసుకున్న నిర్ణయంపై కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు కంటే ఆర్థిక ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చారా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పరీక్షల సమయం దగ్గర్లో ఉన్నప్పుడు స్కూల్‌లో ఇలాంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వడం విద్యా పరంగా సమంజసం కాదని పలువురు అంటున్నారు. అదేవిధంగా ఈ షూటింగ్‌కు సంబంధించి విద్యాశాఖ అధికారుల అనుమతి ఉందా? ఉంటే ఏ షరతులతో ఇచ్చారు? లేక ముందస్తు అనుమతి లేకుండానే జరుగుతోందా? అనే అంశాలపై స్పష్టత లేకపోవడం పరిస్థితిని మరింత సందేహాస్పదంగా మార్చింది. తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు. పరీక్షలు పూర్తయ్యే వరకు షూటింగ్ వంటి కార్యక్రమాలను నిలిపివేసి, విద్యార్థులకు ప్రశాంతమైన చదువు వాతావరణం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రాధాన్యత కాదా? లేక వాణిజ్య ప్రయోజనాలే ముఖ్యమా? అనే ప్రశ్న ఇప్పుడు శంకర్ పల్లి ప్రాంతంలో హాట్ టాపిక్‌గా మారింది. జిల్లా విద్యాశాఖ, స్థానిక అధికారులు తీసుకునే నిర్ణయం ఏమిటో చూడాల్సి ఉంది.



# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలంటే..

## యాక్షన్ ప్లాన్ అమలు కీలకం!



- ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి
- గ్రామాల్లో మౌలిక సదుపాయల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచన
- ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తేనే అభివృద్ధి సాధ్యమని వెల్లడి


**సంగారెడ్డి, మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :**

క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన యాక్షన్ ప్లాన్ అమలు కీలకమని టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. మెదక్ కలెక్టరేట్లో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ప్రభుత్వం రూపొందించిన యాక్షన్ ప్లాన్ ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అమలు కావాలని ఆమె అన్నారు. ప్రతి శాఖ అధికారి సమయపాలన పాటిస్తూ, అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో పూర్తి చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలని నిర్మల జగ్గారెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచే యాల్సిన అవసరం ఉందని ఆమె స్పష్టం చేశారు. యాక్షన్ ప్లాన్‌లో నిర్ణయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**జిల్లా అభివృద్ధికి సమిష్టిగా పనిచేయాలి ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికను విజయవంతంగా అమలు చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవల్లో పారదర్శకత ఉండాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారం చూపడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం చేయడంతో పాటు పేద ప్రజలకు అందే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని చెప్పారు. అధికారులు గ్రామాల వారీగా ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావడానికి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేష్ శెట్కార్, రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు రోహిత్ రావు, సంజీవ రెడ్డి, ఉమ్మడి మెదక్ జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాన్న నేనిక చదువుకోను...!



**గుండు కోటేశ్వర్ రావు**
**కాశీబుగ్గ వరంగల్**
**9849992431**

సాయంకాలం బడి గంట మ్రోగనానే, రమణయ్య, క్లాస్ తీసుకుంటున్న వాడల్లా బడి గంట విని, స్టాఫ్ రూంలోకి వెళ్ళి, అందరికి బై చెప్పి, బయటకు వస్తుంటే అటెండర్ రాఘవులు చూసి సార్, ఈ తాటి చెట్టు కల్లు త్రాగేది ఉందా లేదా, ఆ మాట విన్న రమణయ్య,లేదు రోజు ఇంటి దగ్గర ఒక్కటే గొడవ స్కూల్ వదలగానే నేరుగా ఇంటికి re రమ్మని, మా అమ్మాయి పదే పదే చెప్పుతుంది అందుకని ఇక నుంచి ఎక్కడికి వెళ్ళేది లేదు.ఇంటికే నేను వెళ్ళిపోతాను.. అని అనుకుంటూ రమణయ్య ఇంటి మొఖం పట్టిండు...!

ఇంటికి వచ్చే వేళ ముందే తెలుసు కాబట్టి మా"చిట్టి రమ్య"నన్ను చూస్తూనే "నాన్నా నేనిక చదువుకోను అమ్మ నన్ను, ఎప్పుడూ చదువుకోమంటూనే ఉంటుంది.. నాకు ఇష్టమైతే చదువు కుంటాను లేదా, నేనిక చచ్చిపోతాను , ఇట్లేనే ఇబ్బంది పెట్టితే, అసలు ఇంట్లోనే లేకుండా వెళ్ళిపోతాను అంటూ కూతురు రమ్య ఎంతో వేదనతో చెప్పడం రమణయ్యకు బాధ వేస్తుంది. ఆ మాటలు విన్న రమణయ్య చల్ల చెమటలు పట్టాయి. తాత్కాలికముగా రమ్య కోపం తగ్గటానికి సరే, బంగారు తల్లి.. నేను అమ్మాతో చెప్పి, నిన్ను ఇబ్బంది పెట్టవద్దని చెపుతాను,సరేనా అంటూ లోనికి వెళ్లి భార్య సరళతో,నీవు రమ్యను అది భయ పడేంతగా కోపం చెయ్యకు అని చెప్పి, సరే, నాకు కాపీ తెమ్మని చెప్పిండు రమణయ్య .. కొద్ది సేపటి, తర్వాత రమణయ్య చూడు సరళ నీ కో విషయం చెప్పుతా నీకు తెలియనిది కాదు బాలల అందరికి స్కూల్ నుండి రాగానే తోటి పిల్లలతో కలిసి ఆడుకోవాలని ఉంటుంది. పైగా దానిది కూడ ఆడుకునే వయసే కదా. ముందు ముందు అదే బాగా చదువుకుంటుందిలే. దయ చేసి కోపం చేస్తే నా,మీద ఒట్టే అంటూ, అయిన, మనకు ఏం తక్కువ,ఒక్కగానొక్క కూతురు దాన్ని ఏమనకు అన్నాడు రమణయ్య... అది విన్న సరళా అయ్యో రామ దాని, బాగు కోసం చెప్పితే అంతా పెద్ద మాటలు ఎందుకండీ అంది బాధ పడుతూ సరళా... నిజానికి,లోకములో ఎక్కువ మంది తల్లులే పిల్లలను స్కూల్ నుండి రాగానే చదివిస్తారు. ఆటలకు పోనివ్వకుండ. కాబట్టి, సరళా కూడ అదే,విధంగా కూతురు బాగు కోసం ఆరాటపడి చదువుకొమ్మాటుంది. అందుకని ఆలోచిస్తున్న సరళ అందుకని, ఇప్పుడు పరీక్షల టైమ్ కాబట్టి,చదివే పిల్లల కన్నా చదివించే అమ్మలకే పరీక్షలు...రాస్తున్నట్లు బాధ పడుతూ పిల్లల వెంట పడి చదువుకొమ్మని చెపుతుంటారు.. నేటి,బాలల మేధాశక్తికి పరీక్షలు కొలమానం కాదు, అనుకోని రమణయ్య ఉండటం చూసి,ఒక్క సారి ఉలిక్కి పడ్డ సరళ ఆయనకే గుర్తు చేస్తే సరిపోతుంది.ఇంకో వారం రోజులే పరీక్షలు ఉన్నాయని చెప్పితే,సరి పోతుంది. దాని చదువు సంగతి ఆయనే చూసు కుంటాడని, మనసులో అనుకోని రమణయ్య ఎదురు ఉండటంతో ఆమె అక్కడికే వెళ్లి హల్లో కూర్చొని టెలివిజన్ చూస్తుంది... భర్త, రమణయ్య వచ్చింది చూసి కూడా. ఆలోచనలతో ఉండటంతో , వెంటనే కాపీ ఇవ్వలేదని గుర్తుకు, వచ్చి, లోనికి వెళ్లి కాపీతో ఆయనకు ఎదురుగా కూర్చుంటూ, మన "రమ్య"కు ఇంకో వారం రోజుల్లో పరీక్షలు మొదలౌతాయి.రమ్య ఇంత వరకు చదివినట్లు నాకు ఏం కనిపించ లేదని అంది. రమణయ్య తో సరళా, ఎక్కడి నుంచో ఊడి పడ్డ "రమ్య"అమ్మ నేను అంత విన్నాను. నాన్నతో చెపుతుంటే ఇదిగో, నేను నీ, దృష్టిలో మొద్దును కావచ్చును. కానీ,ఇక్కడ రమణయ్య కూతురు "రమ్య" ఆయన, మొద్దు కాదు కదా.. అయన మొద్దు అయితే కదా నేను మొద్దు అవ్వటానికి... అది ,సరే గాని అమ్మ ఇక, నాన్నను ఏమి అడగకు, నేను మొదటి శ్రేణిలో పాస్ అయితే చాలు కదా, కాక పోతే నన్ను, నాన్నను అడుగు నేను, నాన్న పేరు నిలబెట్టి,నీతో నాకు కావలసినవి కోనిపించు కుంటాను, అట్ల చెయ్యక పోతే నా పేరు "రమ్య" కాదు అర్థం అయిందా, మై డియర్ అమ్మ.. సరళా గారు అంటూ... నేను మా దోస్తులతో ఆడుకోవడానికి వెళ్తున్న నాన్న అంటూ వెళ్ళింది రమ్య శరవేగముగా...! కూతురు, రమ్య మాటలు, విన్న ఇద్దరు ఒకరిమొఖాలు నొకరు చూచుకుంటూ బిత్తర పోయారు...అప్పుడు రమణయ్య చూడు సరళ,నేనొక్కటి చెపుతా విను,ఏమంటే,ఈ ప్రపంచ వ్యాప్తంగా విజ్ఞానాన్ని ఔపాసన పట్టాలన్న... ఉద్యోగపు హోదాలు పొందాలన్న చదువే మార్గం... అయిన, ప్రతి పిల్లలకు వారి వారి తల్లిదండ్రుల మేధాశక్తులు కొన్ని పుట్టుకతోనే వస్తాయని గ్రహించు. దానికి తోడు అదృష్టం ఉంటే వారు జీవితములో నిలదొక్కుకున్నట్లే... సరళ, ఏం అనుకోకు నా,కూతురు రమ్య మీద, నాకు వందకు వంద శాతం నమ్మకం ఉంది.బాగా పరీక్షలు రాసి బాగా మార్కులు తెచ్చుకొని నిన్ను సంతోషపర్చుచుందని నా పూర్తి నమ్మకం...! ఐన,అన్నింటికి ఆ దయామయుడు ఉన్నాడు కదా సరళా... నీవేమి దిగులు పడకు అంటు ఆమెను లోనికి తీసుకెళ్ళినాడు...! ఐన ఓ తల్లిగా నీవే సరిగ్గా పేదరికము వల్ల ఆనాడు చదువు కోలేదని అప్పుడప్పుడు నీవు బాధ పడటం నాకు తెలుసు కదా, అందుకే నీ తపన రమ్య బాగా చదువుకొని పెద్ద ఉద్యోగంలో స్థిర పడాలని, నిన్ను నేను ఇప్పుడు రమ్యను కోపం చెయ్యడం తప్పు లేదు కదా.. నేనే రమ్య కు నచ్చ చెప్పి చదివిస్తా నీవు నిశ్చింత ఉండు దాని అదృష్టం ఏలా రాసి ఉంటే అలా జరుగక మానదు.దాన్ని కన్న తల్లి దండ్రులుగా దాని క్షేమం కోరి చెపుతున్నాము. మిగతాది దైవలీల...!

## కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించాలని వినతి

**కామారెడ్డి, మార్చి 06 (నవజ్యోతి ప్రతినిధి) :**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు నాయకులు ఈ విజ్ఞప్తిని కలెక్టరేట్ దృష్టికి తీసుకెళ్లారు.

**పార్టీ కార్యకలాపాలకు ఇబ్బందులు**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి ఇప్పటివరకు సొంత కార్యాలయం లేకపోవడం వల్ల పార్టీ సంబంధిత కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాయకులు వివరించారు. పార్టీ శ్రేణులు మరియు ప్రజలకు అందుబాటులో ఉండేలా ఒక శాశ్వత భవనం అవసరమని వారు పేర్కొన్నారు.

**2 ఎకరాల స్థలం కావాలని విన్నపం**

ఈ సమస్యను పరిష్కరించేందుకు జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయ నిర్మాణానికి దాదాపు AC 2.0 GH (రెండు ఎకరాల) ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని



కలెక్టర్‌ను కోరారు. ఈ స్థలం కేటాయింపు ద్వారా జిల్లాలో పార్టీ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించడానికి వీలవుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. జిల్లా యంత్రాంగం ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన స్థల కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలని వారు వినతి పత్రం ద్వారా అభ్యర్థించారు.




## హైదరాబాద్‌లో నెక్స్ట్ జెన్ అవరోకిన్ టెక్నాలజీస్ ప్రారంభం

- ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు
- అధునాతన ఎలక్ట్రానిక్, ఎంబెడెడ్ టెక్నాలజీలపై సంస్థ దృష్టి
- టెక్నాలజీ హబ్‌గా తెలంగాణ ఎదుగుదలకు నిదర్శనం

**హైదరాబాద్, మార్చి 6 (నవజ్యోతి ప్రతినిధి) :**

హైదరాబాద్‌లో నెక్స్ట్ జెన్ అవరోకిన్ టెక్నాలజీస్ ఇండియా ఎల్ఎల్‌పీ సంస్థ ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. తెలంగాణలో టెక్నాలజీ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఈ సంస్థ ప్రారంభం ప్రోత్సాహకరమని ఆయన తెలిపారు. ఈ సంస్థ అధునాతన ఎలక్ట్రానిక్ వ్యవస్థలు, ఎంబెడెడ్ టెక్నాలజీలు మరియు ఇంజినీరింగ్ పరిష్కారాలపై పనిచేస్తోంది. ముఖ్యంగా ఏరోస్పేస్, రక్షణ రంగం మరియు పారిశ్రామిక ఆటోమేషన్ వంటి కీలక రంగాలకు సంబంధించిన సాంకేతిక పరిష్కారాలను అందించడంపై సంస్థ దృష్టి పెట్టింది. అనుభవజ్ఞులైన ఇంజినీర్ల బృందం స్థాపించిన ఈ సంస్థ పరిశోధన ఆధారిత ఆవిష్కరణలు, అధునాతన హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్ రూపకల్పన సామర్థ్యాలతో ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ఈ సంస్థ ప్రారంభం తెలంగాణను ఎలక్ట్రానిక్స్, ఎంబెడెడ్ సిస్టమ్స్ మరియు హైటెక్ తయారీ రంగాల్లో కీలక కేంద్రంగా ఎదుగుతున్నదానికి నిదర్శనమని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.




## పుట్టినరోజున శ్రీవారిని దర్శించుకున్న జాన్వీ

జాన్వీ కపూర్ తన పుట్టినరోజు సందర్భంగా కలియుగ దైవం శ్రీవారిని దర్శించుకున్నారు. మార్చి 6 తన 29వ పుట్టినరోజును పురస్కరించుకుని తిరుమల వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం కోసం కాలిబాటన తిరుమలకు చేరుకున్నారు. తన పిన్ని నటి మహేశ్వరితో మెట్లమార్గంలో కొండపైకి చేరుకున్న జాన్వీ తెల్లవారుజామున వి.ఐ.పి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకుంది. దర్శనం అనంతరం జాన్వీకి రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వచనాలు అందజేయగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందించారు. సాంప్రదాయ పట్టు వస్త్రాల్లో మెరిసిపోతున్న జాన్వీని చూసేందుకు భక్తులు ఎగబడగా, ఆమె ఎంతో ఓపికతో వారితో సెల్ఫీలు దిగుతూ కన్పించారు. ప్రస్తుతం తెలుగు సినిమాలపై ప్రత్యేక దృష్టి సారించిన ఈ భామ, ఇప్పటికే 'దేవర' చిత్రంతో అదరగొట్టి, త్వరలో రామ్ చరణ్ సరసన బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రాబోతున్న భారీ చిత్రం 'పెద్ది' ద్వారా ప్రేక్షకులను పలకరించనున్నారు.




# ఆసక్తిగా సాగే.. 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'



టాలీవుడ్ సీనియర్ నటీనటులు శివాజీ, లయ సుదీర్ఘ విరామం తర్వాత జంటగా నటించిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ క్రైమ్ కామెడీ డ్రామాను శివాజీ స్వయంగా నిర్మించారు. భారీ అంచనాల మధ్య శుక్రవారం విడుదలైంది. హార్సిలి హిల్స్‌లో నివసించే శ్రీరామ్ (శివాజీ) ఒక నిజాయితీ గల పంచాయతీ కార్యదర్శి. తన భార్య ఉత్తర (లయ), రీల్స్ పిచ్చితో వింత పనులు చేసే కొడుకు నితిన్ అలియాస్ బిట్టు (రోహన్)తో కలిసి సాధారణ జీవితం గడుపుతుంటాడు. అయితే, ఆడవాళ్ల పిచ్చి ఉన్న స్థానిక ఎస్సై విక్రమ్ వాసుదేవ్ (ప్రిన్స్), శ్రీరామ్ లేని సమయంలో ఉత్తరపై కన్నేసి వారి ఇంటికి వస్తాడు. కానీ ఊహించని విధంగా శ్రీరామ్ కొడుకు చేతిలో ఆ ఎస్సై హత్యకు గురవుతాడు. అసలు కథ ఇక్కడే మొదలవుతుంది. ఆ హత్య కేసు నుండి తన కుటుంబాన్ని కాపాడుకోవడానికి శ్రీరామ్ ఏం చేశాడు? శవాన్ని మాయం చేసే క్రమంలో వారు ఎదుర్కొన్న ఇబ్బందులేంటి? మరోవైపు కోటి రూపాయల గిఫ్ట్ బ్యాగ్ కోసం ఎమ్మెల్యే తిమ్మప్ప (శరత్ లోహితాశ్వ) గ్యాంగ్ శ్రీరామ్ వెంట ఎందుకు పడింది? ఈ గందరగోళంలో కానిస్టేబుల్ సుధీర్ (ధనరాజ్) పాత్ర ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ చిత్రం. దర్శకుడు సుధీర్ శ్రీరామ్ ఒక డార్క్ క్రైమ్ థ్రిల్లర్‌ను వినోదాత్మకంగా మలచడంలో సఫలమయ్యాడని చెప్పవచ్చు. కథలో పెద్దగా కొత్తదనం లేకపోయినప్పటికీ, పాత్రల చిత్రణ మరియు కథనాన్ని నడిపించిన తీరు ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సినిమా ఆరంభంలో పాత్రల పరిచయం, ఆ తర్వాత వచ్చే మలుపులు ప్రేక్షకుడిని కథలోకి తీసుకెళ్తాయి. అయితే ఎప్పుడైతే హత్య జరుగుతుందో, అక్కడి నుండి కథ థ్రిల్లింగ్ మోడ్‌లోకి మారుతుంది. శవాన్ని మాయం చేసేందుకు హీరో వేసే ప్లాన్లు, మరోవైపు ఎమ్మెల్యే మనుషుల నుంచి తప్పించుకునే సీన్లు ఆసక్తిని కలిగిస్తాయి. అయితే, ద్వితీయార్థంలో అక్కడక్కడా కథనం కాస్త నెమ్మదించినట్లు అనిపిస్తుంది. శివాజీ తనదైన టైమింగ్ మరియు అనుభవంతో శ్రీరామ్ పాత్రలో ఒదిగిపోయారు. మధ్యతరగతి తండ్రి పడే తపనను చక్కగా పండించారు. చాలా కాలం తర్వాత తెరపై కనిపించినా, తన నటనతో అలరించింది లయ. ఇక కొడుకు పాత్రలో రోహన్ తన అల్లరితో నవ్వించగా, ధనరాజ్ పాత్ర చివరిలో సర్ప్రైజ్ చేస్తుంది. శరత్ లోహితాశ్వ, ప్రిన్స్ తమ పరిధి మేరకు నటించారు.

# పెద్ది నుంచి జాన్వీకపూర్ వీడియో విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది'లో కథానాయిక జాన్వీ కపూర్ ఈరోజు తన 29వ పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని చిత్ర యూనిట్ ఆమెకు బర్త్‌డే విషెస్ తెలుపుతూ ఒక స్పెషల్ వీడియోను విడుదల చేసింది. కాటుక అక్కర్లేని ఆ కళ్లు, ముక్కుపుడక అక్కర్లేని ఆ ముక్కు.. అంటే అలంకరణ అక్కర్లేని అరుదైన చికిరియే ఈ చికిరి.. అంటూ దర్శకుడు బుచ్చిబాబు సనా జాన్వీని ప్రశంసిస్తూ ఉన్న ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో జాన్వీ 'అచ్చియమ్మ' అనే పల్లెటూరి యువతి పాత్రలో నటిస్తుంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ సహకారంతో వృద్ధి సినిమాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 30 న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో జాన్వీ కపూర్ 'అచియమ్మ' అనే పాత్రలో కనిపించబోతోంది. బుచ్చిబాబు తన ట్వీట్‌లో.. 'నీతో వర్క్ చేయడం చాలా సంతోషంగా ఉంది. స్క్రీన్ మీద అచియమ్మగా నీ పవర్‌ఫుల్ అవతారాన్ని ప్రపంచం చూడబోతున్నందుకు నేను చాలా ఎ÷–జగ్జైటెడ్‌గా ఉన్నాను' అంటూ పేర్కొన్నారు. విడుదలైన పోస్టర్‌లో జాన్వీ లుక్ అందరినీ ఆకట్టుకుంటోంది. గతంలో శ్రీదేవి – చిరంజీవి జోడీ వెండితెరపై సృష్టించిన మ్యాజిక్ గురించి తెలిసిందే. ఇప్పుడు వారి వారసులు రామ్ చరణ్ – జాన్వీ కపూర్ కలిసి నటిస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి.




# వృషకర్మ గ్లింప్స్ అద్భుతం: సుకుమార్

యువసామ్రాట్ నాగచైతన్య నటిస్తున్న మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ' ఫస్ట్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ గ్లింప్స్ చూసిన ప్రముఖ దర్శకుడు సుకుమార్, చిత్ర బృందంపై ప్రశంసల వర్షం కురిపించారు. సుకుమార్ రైటింగ్స్ కూడా ఈ నిర్మాణంలో భాగస్వామి కావడంతో, ఆయన ఈ అవుట్‌పుట్ పట్ల ఎంతో సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.సుకుమార్ అభినందనలపై నాగచైతన్య ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందిస్తూ.. 'థాంక్యూ సుకుమార్ గారు. మీలాంటి విజనరీ నుంచి ఇలాంటి మాటలు రావడం మాకు ఎంతో గౌరవంగా ఉంది. మీ ప్రశంసలు మాకు ఎంతో స్ఫూర్తినిస్తాయి' అంటూ కృతజ్ఞతలు తెలిపారు. కార్తీక్ దండు రూపొందించిన ఈ సూపర్ నేచురల్ ప్రపంచం సుకుమార్‌ను సైతం ఆశ్చర్యపరిచిందని చైతూ ట్వీట్ ద్వారా స్పష్టమవుతోంది. గతంలో కార్తీక్ దండు రూపొందించిన 'విరూపాక్ష' చిత్రానికి సుకుమార్ స్క్రీన్ ప్లే అందించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు 'వృషకర్మ'తో తన శిష్యుడు మరో అద్భుతాన్ని వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడని సుకుమార్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. దీంతో ఈ గురు-శిష్యుల బాండింగ్.. చైతన్యతో వారి అనుబంధం సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది.



# మాస్ రోల్‌లో శర్వానంద్..షో




ఇటీవలే 'నారీ నారీ నడుమ మురారి'తో క్లాస్ హిట్ అందుకున్న శర్వానంద్, ఇప్పుడు రూట్ మార్చి పూర్తి స్థాయి మాస్ రోల్‌లో కనిపించబోతున్నారు. సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'భోగి' చిత్రంలో నటిస్తుండగా. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. 'ధమాకా' ఫేమ్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండటంతో పాటలపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన శర్వానంద్ లుక్ చూస్తుంటే, బాక్సాఫీస్ వద్ద ఈసారి మాస్ జాతర ఖాయమనిపిస్తోంది. దీనికి తోడు నేడు శర్వానంద్ పుట్టినరోజును పురస్కరించుకుని మేకర్స్ ఒక స్పెషల్ రఫ్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. దర్శకుడు సంపత్ నంది ఈ పోస్టర్‌ను షేర్ చేస్తూ.. 'మొన్న గంగని చూశారు.. ఇప్పుడు పెను గంగని చూడండి' అంటూ తన హీరో క్యారెక్టర్‌కు పవర్‌ఫుల్ ఎలివేషన్ ఇచ్చారు. ఈ పోస్టర్‌లో శర్వానంద్ గడ్డంతో, ఇంటెన్స్ లుక్‌లో చాలా డైనమిక్ గా కనిపిస్తున్నారు. శర్వానంద్ కెరీర్‌లోనే ఇది మోస్ట్ మాస్ ఫిల్మ్ అవుతుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ఇక శ్రీ శ్రీనివాస సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని ఆగస్ట్ 28, 2026న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ప్రజంట్ శర్వ లుక్ వైరల్ అవుతుంది.

Printed, Published, Owned by MANNE LAXMAN Printed at Saketh Publications, 312, Trinetra Complex, Sangareddy, Telangana 502001 Published from SY. No. 212, Trinetra Complex, Veerabadra Nagar, Sangareddy, Telangana 502001 P.H: 9908123780, Email:navajyothinews@gmail.com, RNI no. TGTEL/25/A2372, EDITOR: MANNE LAXMAN